


# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891- 2844000

13 to 19 మార్చి 2022

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan | సంచిక : 1 | సంపుటి : 6 | పేజీలు :6


## ఉద్యోగార్జనలో... ముందడుగు

ప్రాంగణ ఎంపికల్లో ఏయూ సరికొత్త రికార్డ్

ఒకే సారి 749 మంది

ఇంజినీరింగ్ విద్యార్థులకు కొలువులు

విదేశాల్లో పీజీకి మరో100 మంది పైగా ఎంపిక

ఏయూ సైన్స్ కళాశాల విద్యార్థులకు కూడా ప్లేస్‌మెంట్‌కు

సన్నాహాలు : వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి

ప్రాంగణ ఎంపికల్లో ఆంధ్ర విశ్వవిద్యాలయం సరికొత్త రికార్డు సృష్టించింది. విద్యార్థుల భవితకు బాటలు వేయడంలో తనకు తానే సాటని నిరూపించుకుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఒకే క్యాంపస్ డ్రైవ్‌లో 749 మంది ఇంజినీరింగ్ విద్యార్థులకు దక్కడమే ఇందుకు నిదర్శనం. వర్సిటీలో దశాబ్దాలుగా ప్రాంగణ ఎంపికలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఆయా ఎంపికల్లో వందలాది మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించిన ఘనత ఏయూకు ఉంది. ఐతే ఇటీవల నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో వర్సిటీ ఆరికార్డులన్నిటినీ అధిగమించింది. ఒకే సారి 749 మంది ఉద్యోగాల కల్పనకు బాటలు వేసి సత్తా చాటింది. ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి నేతృత్వంలోని ఏయూ ఇంజినీరింగ్ కళాశాల ప్లేస్‌మెంట్ సెల్ ఈ ఘనత సాధించింది.

-ఏయూ న్యూస్



వార్త 2 వ పేజీలో

## ఏపీ ఐసెట్ 2022 కార్యాలయం ప్రారంభం



ఐసెట్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న వీసీ ప్రసాద రెడ్డి

**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో ఏపి ఐసెట్ 2022 కార్యాలయం సోమవారం ఉదయం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంబిఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఏపి ఐసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ బాధ్యతను ఏయూ చేపట్టింది. ఏపి ఐసెట్ కార్య కలాపాలను ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన నూతన కార్యాలయం నుంచి నిర్వహిస్తారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ప్రభు త్వం అప్పగించిన బాధ్యతను సమర్థవం తంగా, పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా కన్వీనర్ ఆచార్య ఎన్.కిషోర్ బాబును అభినందిం చారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, పూర్వ ప్రిన్సిపాల్ పి.ఎస్ అవధాని, ఆచార్య సి.హెచ్.వి.వి.ఎస్ భాస్కర రెడ్డి, బి.పార్వతీశ్వర రావు, డీన్‌లు ఆచార్య ఎన్.సత్యనారాయన, టి.షారోన్ రాజు, ఎన్.ఏ.డి పాల్, పి.విశ్వనాధం, జి.శశిభూషణ రావు, తదితరులు పాల్గొన్నారు.

## కెరీర్ డెస్టినేషన్‌గా అమెరికన్ కార్నర్



సదస్సులో మహిళా ఈసీ మెంబర్లను సత్కరిస్తున్న ఆచార్య జేమ్స్ స్టీఫెన్ తదితరులు

అమెరికన్ కార్నర్ సదస్సులో

రెక్టార్ ఆచార్య కె.సమత

రెండు దశాబ్దాలుగా

వివిధ దేశాల్లో

245 అమెరికన్ కార్నర్లు

వార్త 2 వ పేజీలో

## ఏయూకు మెగా ప్రాజెక్ట్

- రూ.4.83 కోట్ల ప్రాజెక్ట్ ఏయూకు అప్పగించిన సీపీసీబీ
- నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రాజెక్ట్‌గా కార్యకలాపాలు
- సీపీసీబీ నుండి రాష్ట్రంలో తొలి ప్రపోజల్ దక్కించుకున్న ఏయూ
- అధ్యయనానికి రంగం సిద్ధం చేస్తున్న ఏయూ ఎన్విరాన్మెంటల్ ఇంజినీరింగ్ విభాగం
- పలు నగరాల్లో గాలి కాలుష్యం తగ్గుదలకు చేపట్టాల్సిన చర్యలపై అధ్యయనం

మరో ప్రతిష్టాత్మక మెగా ప్రాజెక్టును ఏయూ దక్కించుకుంది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్(సీపీసీబీ) గాలి కాలుష్యం పెరుగుతున్న నగరాలపై అధ్యయనా నికి ఇటీవల శ్రీకారం చుట్టింది. నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్‌గా సీపీసీబీ ఈ ప్రాజెక్ట్‌కు రూపకల్పన చేసింది. ఇందులో భాగంగా దేశంలోని 135 నగరాలపై పలు ప్రభుత్వ రంగ సంస్థలు అధ్యయనం చేయనున్నాయి. ఇందులో మన రాష్ట్రానికి చెందిన 13 నగరాలు ఉన్నాయి. వీటిలో 5 నగరాలపై ఏయూ ఎన్విరాన్మెంటల్ ఇంజినీరింగ్ విభాగం అధ్యయనం చేయనుంది. దీనికి సంబంధించి రూ.4.83 కోట్ల మెగా ప్రాజెక్ట్‌ను ఆ విభాగం సొంతం చేసుకుంది. నిర్దేశించిన 5 నగరాల్లో గాలి కాలుష్యం తగ్గుద లకు తీసుకోవలసిన చర్యలతో పాటు పలు సూచనలు, సలహాలు తమ నివేదిక ద్వారా సీపీసీబీకి ఈ విభాగం ఏయూ తరపున అందజేయనుంది.

**ఏయూ న్యూస్, మార్చి :** రాష్ట్రంలో 13 నగరాల్లో ఈ అధ్యయనం నిర్వహిస్తున్నారు. ఐతే పలు కేంద్ర, రాష్ట్ర సంస్థలు ఈ అధ్యయనంలో పాల్గొంటుండగా సీపీసీబీ రాష్ట్రం నుండి తొలి ప్రపోజల్‌ను ఆంద్ర విశ్వవిద్యాలయానికి పంపించి, ప్రాజెక్ట్ నిర్వహిం చాలని కోరింది. దీంతో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాజమండ్రి, ఏలూరు నగరాల్లోని గాలి కాలుష్యం నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలు, సూచనలపై అధ్యయనానికి ఏయూ సమ్మతించింది. దీనికి సంబంధించి తొలివిడత నిధులు ఇప్పటికే వర్సిటీకి అందజేసింది. విండ్ డైరెక్షన్, శాంపిలింగ్, మెటీరియాలజీ, మోడలింగ్ వంటి పలు అంశాలపై ఈ అధ్యయనం జరగనుంది. ఈ అధ్యయనం ఏడాదిన్నరలో పూర్తి

మిగతా 2 వ పేజీలో

# భవితకు ముందడుగు....

▶▶ మొదటి పేజీ తరువాయి

విశ్వవిద్యాలయం నుంచి ఇప్పటికే 749 మంది ఉద్యోగాలు సాధించడం గర్వకారణంగా నిలుస్తోంది.

## వందలాది మందికి ఉద్యోగాలు....

ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థలైన ఏక్సెంచెర్‌లో 37, ఐబిఎంలో 22, ఇన్నోమైండ్స్‌లో 16, ష్రీడర్ ఎలక్ట్రిక్‌లో 16, కాగ్నిజెంట్‌లో 226, విప్రోలో 95, ఫాక్ట్‌సెట్‌లో 6, ఎన్‌సిఆర్ 5, బ్యాక్‌ఫ్లిఫ్ట్‌లో 8, ఇన్ఫోసిస్‌కు 26, ఫినామ్ పీపుల్‌కు 9, లార్సన్ టర్బోకు 11, మైక్రాన్ 1, బిఓఎంఎస్ 2, ఐటిసి 2, ఎఫిట్రానిక్స్ 3, టిలికో ల్యాబ్స్ 8, డిఎఫ్‌పిసి 4, ఏస్పిరిన్ ఇన్ఫో లాబ్స్ 14, పవర్ మెక్ 3 ఎంపికయ్యారు. తాజాగా కాన్సిజెంట్ రెండో దశలో 221 మందిని, టెసాల్వ్ సెమీకండక్టర్స్ లో 28 ఎంపికకాగా, వీరి నియామక పత్రాలు రావాల్సి ఉంది.

## భారీ వేతనాలు....

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు భారీ వేతనాలు సైతం లభించాయి. ఫినాన్ పీపుల్ సంస్థ విద్యార్థులకు 13.5-15 లక్షలు వార్షిక వేతగాన్ని అదిస్తోంది. ఏక్సెంచర్ సంస్థ 4.5 లక్షలు, ఐబిఎం 4.5, ఇన్నోమైండ్స్ 6, ష్రీడర్ ఎలక్ట్రిక్ 9.25, కాగ్నిజెంట్ 4.5, విప్రోలో 3.5, ఫాక్ట్‌సెట్ 7.7, ఎన్‌సిఆర్ 14, బాక్‌ఫ్లిఫ్ట్ 6, ఇన్ఫోసిస్ 3.5, లార్సన్ టర్బో 4.5, మైక్రాన్ 7.45, ఐటిసి 10, బిఓఎంఎస్ 2.4, ఎఫ్రక్ట్రానిక్స్‌లో 3.9, టిలిచో లాబ్స్ 3.6, డిఎఫ్‌పిసి 3.25, ఏస్ప్రిన్ ఇన్ఫో లాబ్స్ 3.25, పవర్ మెక్ 2.8 లక్షలు వార్షిక వేతనాలుగా అందిస్తున్నాయి.

## మనసుకు నచ్చిన ఉద్యోగం....



నేను ఏయూలో మెకానికల్ ఇంజనీరింగ్ చదువుతున్నాను. నాకు మెదటి నుంచి డిజైనింగ్‌పై ఆసక్తి అధికంగా ఉండేది. నేను చదివిన కోర్సుకు అనుసంధానంగా ఉండే కోర్ కంపెనీలో ఉద్యోగం సాధించాలని ఆశపడ్డాను. దీనిని సాకారం చేసే విధంగా ఏయూ అధికారులు సహకారం అందించారు. నేను ప్రస్తుతం 9 లక్షల వార్షిక వేతనంతో ష్రీడర్ ఎలక్రిక్ సంస్థలో ఎంపిక కావడం జరిగింది. ఏయూలో చదువుకుంటున్న సమయంలో ఆచార్యులు, సీనియర్ విద్యార్థులు అందించిన సహకారం నా అభివృద్ధికి ఎంతనానో దోహదపడింది.

-అలేఖ్య కొమ్మాజోస్యుల

## తల్లిదండ్రుల సంతోషానికి అవధులు లేవు...



ఏయూ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ కోర్సు చేస్తున్నాను. నేను ఎన్‌సిఆర్ కార్పొరేషన్‌లో 14 లోలు వార్షిక వేతనంతో ఉద్యోగం లభించింది. దీనితో పాటు ఏక్సెంచర్, విప్రో సంస్థలకు సైతం ఎంపిక కావడం జరిగింది. నా అభివృద్ధి పట్ల తల్లిదండ్రులు ఎంతో ఆనందంగా ఉన్నారు.

-ఎం.తులసీ శ్రీ

## నాలుగు సంస్థల్లో ఉద్యోగాలు లభించాయి.....



ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజ నీరింగ్(ఇసిఈ) విభా గంలో తృతీయ సంవ త్సరం చదువుతున్నాను. నేను క్యాంపస్ ఇంట ర్వ్యూలలో ఫ్యూచరెన్స్ సంస్థలో 9.5 లక్షల వార్షిక వేతనంతో ఉద్యో గం సాధించాను. వీట ితో పాటు ఏక్సెంచర్, విప్రో, టీసీఎస్ సంస్థల్లో కూడా ఉద్యోగం సాధించాను. నేను ఇసీఈ కోర్సును చదువుతున్నప్పటికీ కోడింగ్‌పై ఆసక్తితో నేర్చుకోవడం జరిగింది. మా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి అవసరమైన కోర్సులను అందుబాటులోనికి తీసుకువచ్చిన వర్సిటీ వైస్ ఛాన్సలర్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

-డి.సుశ్మిత

# ఏయూకు మెగా ప్రాజెక్ట్

▶▶ మొదటి పేజీ తరువాయి

చేసి సీపీసీబీకి నివేదిక అందించనుంది.

## వర్సిటీకి మరిన్ని ప్రాజెక్ట్‌లు



సీపీసీబీ అందించిన నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రాజెక్ట్ వర్సిటీకి తలమానికం కానుంది. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకమైన కేంద్ర విద్యాసంస్థలు ఉన్నప్పటికీ సీపీసీబీ తన తొలి ప్రపోజల్‌ను అంధ్రా యూనివర్సిటీకి అందించి, ప్రాజెక్ట్ స్వీకరించాలని కోరింది. ఇది ఆంధ్రాయూనివర్సిటీ సామర్ధ్యానికి మంచి గుర్తింపు. ఇప్పటికే సీపీసీబీ ప్రపోజల్‌ను అంగీకరించడంతో పాటు డ్రాఫ్ట్ రిపోర్టును పంపించడం జరిగింది. తొలివిడత నిధులు కూడా సీపీసీబీ ఏయూకు అందజేసింది. ఇలాంటి మరిన్ని ప్రాజెక్టులు రాబోయే రోజుల్లో ఏయూ దక్కించుకుంటుంది

-ఆచార్య ఎస్. బాలప్రసాద్
హెచ్‌ఓడి ఏయూ కాలేజి ఆఫ్ ఎన్విరాన్మెంట్ ఇంజినీరింగ్

# కెరీర్ డెస్టినేషన్‌గా అమెరికన్ కార్నర్

▶▶ మొదటి పేజీ తరువాయి



సదస్సులో మాట్లాడుతున్న జి.వెంకట విజయలక్ష్మి

కెరియర్ డెస్టినేషన్ అమెరికన్ కార్నర్ సమావేశం ప్రారంభించిన రెక్టార్ ఆచార్య కె. సమత విద్యార్థులకు కెరియర్ డెస్టినేషన్ అమెరికా దేశం నిలుస్తుందని ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూలోని అమెరికల్ కార్నర్ లో నిర్వహిస్తున్న రెండు రోజుల వర్క్ షాప్, ఇంటర్నేషనల్ కొలాబరేషన్ కరెంట్ ట్రెండ్స్ ను రెక్టార్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా విభిన్న దేశాలలో 245 కి పైగా అమెరికన్ కార్నర్లను ఏర్పాటు చేసిందన్నారు. ప్రతిష్టాత్మక మైన అమెరికన్ కార్నరన్ను విశాఖపట్నం ఆంధ్రవిశ్వవిద్యాలయం వేదికగా ఏర్పాటు కావడం గర్వకారణమన్నారు. ఈ అమెరికన్ కార్నర్ లు రీజినల్ రీసోర్స్ సెంటర్లుగా నిలుస్తాయన్నారు. అమెరికా చరిత్ర సంస్కృతులు ప్రభుత్వ విధానాలు తెలిపే కేంద్రాలుగా ఉన్నాయన్నారు. సదస్సులు డిజిటల్ వీడియోలు ప్రదర్శన, చర్చావేదికలు నిర్వహించడం లో అమెరికన్ కార్నర్ పాత్ర కీలకమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఉన్నత విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. రాష్టంల పాఠశాల స్థాయి నుంచి ఆంగ్ల భాష ప్రావీణ్యం, కమ్యూనికేషన్ స్కిల్స్ ను పెంపొందించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. విశాఖ కేంద్రంగా అమెరికన్ ఎంబసీ ఏర్పాటు కావాలని



అమెరికన్ కార్నర్ సదస్సులో పాల్గొన్న మెంటార్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్ తదితరులు

ఆకాంక్ష వ్యక్తం చేశారు. భారతీయులు అమెరికాలోని అత్యున్నత పదవులను సైతం అధిరోహించడం మన మేధస్సు ప్రతితభకు నిదర్శనంగా తెలిపారు. రాష్ట్ర యువతను అమెరికా పట్ల అవగాహన పెంచేదిశగా ఈ కేంద్రం పనిచేస్తుందన్నారు. పాలకమండలి సభ్యులు ఆచార్య టి. శోభశ్రీ మాట్లాడుతూ హైదరాబాద్ లో అమెరికన్ కార్నర్ గత ఏడాది సెప్టెంబర్ 23 న ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి వర్చువల్ విధానంలో ప్రారంభించారని, ఈ వర్క్ షాప్లో భాగమైన అమెరికన్ కార్నర్ ఆతర్వాత మెదటి అమెరికన్ కార్నర్ ఇదేనన్నారు. విద్యార్థులు, పరిశోధకులు, ఫ్యాకల్టీ కి నైపుణ్యం అందించే విధంగా ఈ అమెరికన్ కార్నర్ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి ఏర్పాటు చేయడం పట్ల అభినందనలు తెలిపారు. ఆంధ్రాయూనివర్శిటీలో అమెరికన్ కార్నర్ ను గొప్ప భవిష్యత్తు దృష్టిలో ఉంచేందుకు మరికొన్ని చర్యలు తీసుకుంటున్నారన్నారు. అమెరికన్ కార్నర్ అనేది యుఎస్. కాన్సులేట్, ఆంధ్రప్రదేశ్ మధ్య భాగస్వామ్యం, ఇది విద్యార్థులకు విద్య సాంస్కృతిక అవకాశాలను అందిస్తుందన్నారు. ఆంగ్లభాష మహిళా విద్య అభివృద్ధిపై దృష్టి సారిస్తుందన్నారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్ డాక్టర్ కృష్ణమంజరి పవార్ మాట్లాడుతూ ఫ్యాకల్టీ వర్క్షాప్ మహిళలకు మొదటి సారిగా నిర్వహించడం అమెరికన్ కార్నర్ ను ప్రశంసించారు. పరిశోధనలో అంతర్జాతీయ సహకారం రోబోయే ప్రాంతాలపై ఎలా దృష్టి పెట్టాలి నాటికి సంబంధించిన సమాచారాన్ని అందిస్తాయన్నారు. ఇలాంటి శిక్షమ వలన అధ్యాపకులకు వృత్తిని మెరుగుపరుస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి అమెరికన్ కార్నర్ మెంటార్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్, కన్వీనర్ ఆచార్య ఎస్. పాల్ డగ్లస్, ఆచార్య డి.ఎం మమత, డాక్టర్ ఏ.ఆర్.ఎ నాగ హనుమాన్, డాక్టర్ ఐ. విజయబాబులు ప్రశంగించారు. అనంతరం అమెరికన్ కార్నర్ తరపున ఆచార్య జేమ్స్ స్టీఫెన్ రెక్టార్, ఇన్ మెంబర్లును సత్కరించారు.



సదస్సులో అమెరికన్ కార్నర్ ప్రాముఖ్యత వివరిస్తున్న డాక్టర్ పి.ఎల్ శరణ్య



ఆంధ్ర విశ్వవిద్యాలయం డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్, ఎం.పి.ఇడి పీజీ విద్యార్థులు ఇంట్రామురల్ క్రికెట్ టోర్నమెంట్ మార్చి 8 నుండి 19 వరకూ నిర్వహించారు. ఈ సందర్భంగా మార్చి 19న జరిగిన ఫైనల్ పోటీలను ఏయూ ఈసీ మెంబర్ ప్రొఫెసర్ జేమ్స్ స్టిఫెన్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభిం చారు. ఎం.పి.ఇడి విద్యార్థులకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ జట్లకు మధ్య ఫైనల్స్ జరిగాయి. ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్.విజయమోహన్, పబ్లిక్ ఎడ్మినిస్ట్రేషన్ విభాగం హెడ్ డాక్టర్ పి.ప్రేమానందం పాల్గొన్నారు. -ఏయూ న్యూస్

# ఏయూ విద్యార్థులకు ఎన్‌టీపీసీ ఇంటర్న్ షిప్‌లు

## ఏయూ అధికారులతో హెపిసీఎల్ అధికారులు బేటీ



**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ అందించడానికి నేషనల్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ ( ఎన్టిపిసి ) ముందుకు వచ్చింది. ఇంజనీరింగ్ విద్యార్థులకు ఎన్టిపికి చెందిన రీజినల్ లెర్నింగ్ ఇనిస్టిట్యూట్ లో గౌరవ వేతనంతో కూడిన ఇంటర్న్‌షిప్ అందించే దిశగా ఏయూ అధికారులు చర్చించారు. ఎన్టీపిసి అడిషనల్ జనల్ మేనేజర్ కె. వెంకటేశ్వర ప్రసాద్ ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదర రెడ్డితో భేటీ అయ్యారు. విద్యార్థులకు ఇంటర్న్ షిప్లు అందించే దిశగా అవగాహన ఒప్పందం చేసుకోవాలని కోరారు. దీనికి ఏయూ వీసీ సానుకూలంగా స్పందిస్తూ ఎన్టిపిసి అందించే సహాకారాన్ని విద్యార్థులకు చేరువ చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు . సత్వరం ఈదిశగా ఎంఓయూ చేసుకోవాలని తెలిపారు . కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాసరావు, రీసెర్చ్ డెవలప్ మెంట్ డీన్ ఆచార్య కె . బసవయ్య తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా రీజినల్ లెర్నింగ్ ఇనిస్టిట్యూట్ కు సంబంధించిన బ్రోచర్ విడుదల చేశారు .

## నరసింహాస్వామి క్షేత్రాలు

# చారిత్రక ప్రాముఖ్యత కలిగి ఉంది




**ఏయూ న్యూస్, మార్చి :** నరసింహాస్వామి క్షేత్రాలు చారిత్రక, సాంస్కృతిక ప్రాముఖ్య తను కలిగి ఉన్నాయని ఆలయ చరిత్రకారులు వైఖానస ఆశ్రమ అధిపతి ఆర్.సింగరాచార్య స్వామి అన్నారు. బుధవారం సెంటర్ ఫర్ ఎమోషనల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నరసింహా ఆలయాలు, వాటి పరిణామం అనే అంశంపై ప్రశంగించారు. నరసింహాస్వామి ఆలయాలకు ప్రపంచ వ్యాప్తంగా చారిత్రక మూలాలు ఉన్నాయని అవి రాక్షస, దుష్టశక్తులపై విజయం గురించి మాట్లాడుతూ విదేశీ భాషల విభాగాధిపతి ఆచార్య డి.వి.ఆర్. మూర్తి మాట్లాడుతూ భారతీయ సంస్కృతికి ప్రత్యేక స్వరూపం గుర్తింపు ఉందన్నారు. ఇది ఎల్లప్పుడూ విలువలు నీతితో శాంతియుత జీవనం వైపు ప్రపంచాన్ని నడిపిస్తుంది. పోషియాలజీ విభాగాధిపతి ఆచార్య వి. శ్రీమన్నారాయణ మూర్తి, సెంటర్ ఫర్ ఎమోషనల్ ఎడ్యుకేషన్ సెక్రటరీ డాక్టర్ సిహెచ్ కృష్ణ వీర్ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# ఏయూను సందర్శించిన జైపూర్ రాజ వంశస్థురాలు సారికా దేవి



జైపూర్ రాజవంశస్థురాలు సారికాదేవిని సత్కరిస్తున్న ఏయూ వీసీ ప్రసాదరెడ్డి

**ఏయూ న్యూస్, మార్చి :** ఏయూను సందర్శించిన జైపూర్ రాజవంశస్తులు ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని జైపూర్ రాజ వంశస్థురాలు సారిక దేవి సందర్శించారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డితో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. వీసీ కి పుష్పగుచ్ఛం అందజేశి శుభాకాంక్షలు తెలిపారు . ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేస్తున్న విధానం సారిక దేవికి వీసీ ఆచార్య ప్ర సాదరెడ్డి స్వయంగా వివరించారు. అనంతరం వర్సిటీ తరపున సారికాదేవిని సత్కరించారు.

# అధ్యాపకవృత్తి ఎంతో విశిష్టమైనది



అధ్యాపకులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్

**ఏయూ న్యూస్, మార్చి :** అధ్యాపకవృత్తి ఎంతో విశిష్టమైనదని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ అన్నారు. మార్చి 15 ఏయూ హెచ్ఆర్‌డిసి కేంద్రంలో నిర్వహిస్తున్న అధ్యాపకుల అవగాహన తరగతుల ముంగింపు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ వృత్తికి విశిష్టమైన గుర్తింపు ఉందన్నారు. విద్యార్థుల వ్యక్తిత్వాన్ని మలచే ప్రక్రియను అధ్యాపకులు చేస్తారన్నారు. అధ్యాపకుల ప్రవర్తన, బోధన కారణంగానే అతనికి సమాజంలో గుర్తింపు లభించడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు లేని సమాజాన్ని ఊహించలేమన్నారు. దశాబ్దాలుగా ఎంతో ఉన్నత స్థానాలకు ఎదిగిన వ్యక్తులు తమకు విద్యాబుద్ధులు చెప్పిన ఆచార్యులను గుర్తుచేసుకోవడం నిత్యం జరుగుతోందన్నారు. విద్యార్థులకు అవసరమైన అకడమిక్ ఎన్విరాన్‌మెంట్ కల్పించడం, వారికి తగిన మార్గదర్శకం అందించడం ఎంతో అవసరమన్నారు. హెచ్ఆర్‌డిసి కేంద్రం నిపుణులైన ఆచార్యులతో నిరంతరం తర్ఫీదును అందిస్తుందన్నారు. దీనిని సద్వినియోగం చేసుకుంటూ ఇక్కడ నేర్చుకున్న అంశాలను విద్యార్థులకు చేరువ చేయాలని సూచించారు. హెచ్ఆర్‌డిసి సంచాలకులు ఆచార్య ఎన్.ఏ.డి పాల్ నాలుగు వారాల శిక్షణ తరగతుల నిర్వహణ, పరీక్ష విధానం, మూల్యాంకనం తదితర అంశాలను వివరించారు. అనంతరం శిక్షణలో పాల్గొన్న అధ్యాపకులకు సర్టిఫీకేట్లను ప్రధానం చేశారు. కార్యక్రమంలో వివిధ కళాశాలల నుంచి విచ్చేసిన అధ్యాపకులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దండి

## వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి

విద్యార్థులను అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్దే నైపుణ్యాలను భవిష్యత్ అధ్యాపకులు కలిగి ఉండాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. ఏయూ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్ ఇన్ ఎడ్యుకేషన్ (ఐఏఎస్ఇ)లో నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరాన్ని సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ విభిన్న అంశాలపై పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. తమ నైపుణ్యాలను, సామర్థ్యాలను నిరంతరం మెరుగు పరచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డిని ఐఏఎస్ఇ తరపున సత్కరించారు. కార్యక్రమంలో ఐఏఎస్ఇ ప్రిన్సిపాల్ ఆచార్య టి.శోభశ్రీ, పాలక మండలి సభ్యురాలు ఆచార్య క్రిష్ణమంజరి పవార్, ఆచార్య టి.షారోన్ రాజు, ఆచార్య నాగరాజ కుమారి, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎస్.హరనాథ్, సిడిసి డీన్ ఆచార్య ఎన్.సత్యనారాయణ, మీడియా రిలేషన్స్ డీన్ ఆచార్య చల్లా రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



వీసీ ప్రసాద రెడ్డిని సత్కరిస్తున్న ఆచార్యులు

# జీవ నైపుణ్యం పెంపొందించుకోవాలి



**ఏయూ న్యూస్, మార్చి :** జీవన నైపుణ్యాలను పెంపొందించడానికి ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించి అమలు చేయాలని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ అన్నారు. మంగళవారం ఉదయం ఏయూ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్ స్టడీస్ ఆన్ ఎడ్యుకేషన్ (ఐఏఎస్ఇ) లో నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈసందర్భంగా విద్యార్థులనుద్దేసించి మాట్లాడారు. ఎన్ ఎస్ఎస్‌లో భాగమైన విద్యార్థులను అభినందించారు. సమాజ సమస్యలను గుర్తించ డం, వాటికి అర్థవంతమైన పరిష్కారాలను చూపడం ఎంతో అవసరమన్నారు. యువతరం తన మేదస్సును సమాజ ఉపయుక్తంగా నిలపాలని సూచించారు. సమాజంలో నిత్యం ఎదురవుతున్న సవాళ్లను అధిగ మించే సామర్థ్యాలను విద్యార్థులు కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఐఏఎస్ఇ ప్రిన్సిపాల్ పాలకమండలి సభ్యురాలు ఆచార్య టి. శోభశ్రీ, విద్యా విభాగాధిపతి ఆచార్య టి. షారోన్‌రాజు, ఐఏఎస్ఇ బిఓ ఎస్ చైర్మన్ డాక్టర్ నాగరాజ కుమారి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ కెవిఆర్ ప్రసన్నకుమారి, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా రిజిస్ట్రార్ అభినందించారు.





# తెలుగులో యశోద కుమారి పీహెచ్‌డీ అవార్డు



**ఏయూ న్యూస్, మూర్చి :** ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు విభాగంలో పరిశోధన చేసిన కొఠారు యశోదకుమారికి పీహెచ్‌డీ అవార్డు వచ్చింది. ఆచార్య జె. అప్పారావు పర్యవేక్షణలో విజయవంతంగా పరిశోధన చేసారు. ఈ సందర్భంగా ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద రెడ్డి యశోదకు పీహెచ్‌డీ అవార్డు అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆచార్యులు, పరిశోధకలు, విద్యార్థులు అభినందించారు.

# ప్రపంచీకరణలో ఆంగ్ల భాషకు అధిక ప్రాధాన్యం

**బేసిక్ ఇంగ్లీష్ గ్రామర్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి**




**ఏయూ న్యూస్, మార్చి :**ప్రపంచీకరణలో ఆంగ్లభాష ప్రాధా న్యత పెరుగుతోంది ప్రపంచీకరణ నేపథ్యంలో ఆంగ్లభాషకు ప్రాధాన్యత పెరుగుతోందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి అన్నారు. ఏయూ ఆంగ్లవిభాగం ఆచార్యులు డాక్టర్ ఎన్. రవి విన్సెంట్ రచించిన బేసిక్ ఇంగ్లీష్ గ్రామర్ ఆంగ్లపుస్తకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులకు ఉపయుక్తం గా వ్యాకరణం పుస్తకాలు తీసుకురావడం మంచి పరిణామమన్నారు. కార్యక్రమంలో ఏయూ ఆంగ్లవిభాగాధిపతి డాక్టర్ ఎన్. సాల్మన్ బెన్నీ , డాక్టర్ లక్ష్మణ, డాక్టర్ ఎన్. రవి విన్సింట్, తదితరులు పాల్గొన్నారు.



# నేటి సమాజం పర్యావరణ ఆవశ్యకతపై అవగాహన సదస్సు

**ఏయూ న్యూస్, మార్చి :** నేటి సమాజంలో అత్యంత ఆవశ్యకత కలిగిన పర్యావరణం పరిరక్షణ అనే అంశంపై ఇంగ్లీషు మీడియం హైస్కూల్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆర్.కె. బీచ్ నుండి వైఎంసీ వరకూ నిర్వహించిన ఈ ర్యాలీలో ప్రొఫెసర్ బోడెపూడి ప్రసాదరావు , ప్రిన్సిపాల్ ఎం.చంద్రకళ, వైస్ ప్రిన్సిపాల్ డి. పార్వతి, ఆర్ లలిత తదితరులు పాల్గొని విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను వివరించారు. పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన ప్లకార్డులు పట్టుకొని విద్యిర్థు లు నినాదాలు చేశారు. ఈ ర్యాలీ ప్రశాంతంగా జరిగేందుకు పోలీసులు సహకరించారు.

# సమాజ ఉపయుక్తంగా పరిశోధనలు జరగాలి



## అటామిక్ మినరల్స్ డైరెక్టరేట్ ఫర్ ఎక్స్‌ప్లోరేషన్ అండ్ రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ దీపక్ కుమార్ సిన్హా

**ఏయూ న్యూస్, మార్చి :** సామజిక ప్రయోజనాన్ని కాంక్షిస్తూ పరిశోధనలు జరపాలని అటామిక్ మినరల్స్ డైరెక్టరేట్ ఫర్ ఎక్స్‌ప్లోరేషన్ అండ్ రీసెర్చ్(ఏఎండి) డైరెక్టర్ డాక్టర్ దీపక్ కుమార్ సిన్హా అన్నారు. గురువారం ఆయన ఏయూను సందర్శించారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో భేటీ అయ్యారు. అనంతరం ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో వీసీ ప్రసాద రెడ్డి సమక్షంలో ఏయూతో అవగాహన ఒప్పందం చేసుకున్నారు. అవగాహన ఒప్పందంలో భాగంగా ఏఎండి అభివృద్ధి చేసిన సాంకేతికత, పరిశోధన ఫలితాలు, నిపుణుల జ్ఞానాన్ని ఏయూకు అందుబాటులో ఉంచడం జరుగుతుంది. ఏఎండి నిపుణులు జియాలజీ, జియో ఫిజిక్స్, నూక్లియర్ ఫిజిక్స్, ఐసోటోపిక్ డేటింగ్, అనలిటికల్ కెమిస్ట్రీ విభాగాలలో తమ జ్ఞానాన్ని ఏయూ విద్యార్థులకు, పరిశోధకులకు చేరువ చేస్తారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో నిపుణులైన ఆచార్యులు తమజ్ఞానాన్ని అందించడం జరుగుతుంది. ఆంధ్రవిశ్వవిద్యాలయం, ఏఎండి సంస్థలు దీర్ఘకాలం పాటు విద్య, పరిశోధన రంగాలలో కలసి పనిచేయాలని అవగాహన ఒప్పందం చేసుకున్నారు. సంయుక్తంగా పరిశోధన ప్రతిపాదనలు సిద్ధం చేసి, వాటిని అమలు చేసే దిశగా పనిచేస్తారు. పరిశోధకులకు మార్గదర్శకం అందించే అంశాలలో సైతం రెండు సంస్థలు సమన్వయంతో పనిచేస్తాయి. రెండు సంస్థల సాంకేతికత ఉపకరణాలు, ప్రయోగశాలను వినియో గానికి ఉపయుక్తంగా ఉంచడం జరుగు తుంది. అవగాహన ఒప్పందం అనంత రం డాక్టర్ దీపక్ కుమార్ సిన్హా మాట్లాడు తూ తాము నాణ్యమైన విత్తనాల రూపక ల్పన, పరిశుభ్రమైన త్రాగు నీరు అందించడం, వ్యర్థాల సమర్ధ నిర్వహణ, నూతన వంగడాలను అభివృద్ధి చేయడం, పండ్లు మగ్గే సమయం పెంచడం ద్వారా విదేశాలకు రవాణా అవకాశాలు పెంపుదల చేయడం, అర్బన్ వేస్ట్ మేనేజ్‌మెంట్, బయో మేన్యూర్ తయారీ, టిష్యూకల్చర్‌లో మెక్కల పెంపకం తదితర రంగాలకు ఉపయుక్తమైన సాంకేతికతలను అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఏయూ విద్యార్థులను శాస్త్రవేత్తలుగా, ఆవిష్కర్తలుగా తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఆర్టిఫీషియల్ ప్రోటీన్ తయారీపై పరిశోధనలు జరుపుతామన్నారు. సమాజానికి మరింత విలువను జోడించే విధంగా విశ్వవిద్యాలయం పనితీరు ఉంటోందన్నారు. ఏయూలో ఏర్పాటవుతున్న ఫుడ్ టెస్టింగ్ ల్యాబరేటరీ, అవంతి ఫౌండేసన్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు, ఐఓటిలో నాస్‌కామ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, ఏయూ సిబ్, ఐపిఆర్ చెయిర్ ఏర్పాటు తదితర అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేశారు. భవిష్యత్తులో వీటిలో ఏఎండి భాగం కావాలని ఆహ్వానించారు. ఏయూలో ఆకృతి విలేజ్‌ను నిర్మించాలని, దీనికి అవసరమైన వసతులను తాము అందిస్తామన్నారు. డాక్టర్ సిన్హాను ఏయూకు విజిటింగ్ ప్రొఫెసర్‌గా ఆహ్వానించారు.

కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్, పాలక మండలి సభ్యులు ఆచార్య టి.శోభశ్రీ, బార్క్ రాజ రామన్న ఫెలో డి.వెంకటేశ్వర్లు, ఏఎండి అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ టి.ఎస్ సునీల్ కుమార్, బెన్‌ఓఐ హెడ్ డాక్టర్ ఎరిక్ డి క్రూజ్, నాగేశ్వర రావు, ఏయూ జియాలజీ విభాగాధిపతి ఆచార్య కె.ఎస్.ఎన్ రెడ్డి, డీన్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయ రావు, ప్రిన్సిపాల్స్ ఆచార్య కె.శ్రీనివాస రావు, పేరి శ్రీనివాస రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్సిటీ తరపున డాక్టర్ సిన్హాని సత్కరించి, జ్ఞాపిక బహూకరించారు.



# విద్యార్థినులకు అందుబాటులోకి హాస్టల్

## ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి



**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులకు ఉపయుక్తంగా హాస్టల్ సముదాయాన్ని అందుబాటులోనికి తీసుకువచ్చారు. గురువారం ఉదయం శివాజిపాలెంలోని మహిళా ఇంజనీరిగ్ కళాశాల ప్రాంగణంలో నూతనంగా మూడు అంతస్థుల్లో హాస్టల్‌ను తీర్చిదిద్దారు. దీనిని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ప్రారంభించారు. సుమారు 120 మంది విద్యార్థినులకు వసతి కల్పించే దిశగా దీనిని ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.కె భట్టి, ఆచార్య వజీర్ మహ్మద్, యూనివర్సిటీ ఇంజనీర్ శంకర రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య ప్రశన్నశ్రీకి సన్మానం



**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగం ఆచార్యులు ఎస్.ప్రసన్నశ్రీ ప్రతిష్టాత్మకమైన నారీశక్తి పురస్కారాన్ని రాష్ట్రపతి నుంచి స్వీకరించిన సందర్భాన్ని పురస్కరించుకుని గురువారం ఏయూ హిందీ విభాగంలో ఆమెను ఘనంగా సత్కరించారు. విశ్వవిద్యాలయం నుంచి ప్రతిష్టాత్మకమైన పురస్కారాన్ని స్వీకరించడం పట్ల ఆచార్యులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హిందీ విభాగాధిపతి, సిడిసి డీన్ ఆచార్య ఎన్.సత్యనారాయణ, హెచ్‌ఆర్‌డిసి సంచాలకులు ఆచార్య ఎన్.ఎ.డి పాల్, గ్రంధాలయ విభాగాధిపతి డాక్టర్ ధనరాజ్, డాక్టర్ ఏడుకొండలు, హిందీ విభాగ ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏయూ వైద్యశాలకు నూతన యంత్రాలు

## ఫిజియోథెరపీ, రక్తపరీక్షల విభాగానికి ఉపయుక్తంగా ఏర్పాటు



వైద్యశాల నూతన ఉపకరణాలు ప్రారంభిస్తున్న దృశ్యం

**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉద్యోగులకు సమర్ధవంతమైన సేవలు అందించే విధంగా ఏయూ వైద్యశాలకు పలు నూతన ఉపకరణాలు, యంత్రాలను సమకూర్చారు. వీటిని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మార్చి 17 ఉదయం ప్రారంభించారు. వర్సిటీ ఫిజియో థెరపీ విభాగంలో మరిన్ని సేవలు అందించే విధంగా టెన్స్, ఐఎఫ్‌పి, ఎస్‌డబల్యూ, ట్రాక్షన్ యంత్రాలను, రక్తపరీక్షల విభాగంలో నూతనంగా హెమటాలజీ సెల్ కౌంట్ మెషీన్‌ను ఏర్పాటు చేశారు. దీని సహాయంతో విభిన్న రక్తపరీక్షలను ఏయూ ఉద్యోగులకు అందుబాటులోనికి రానున్నాయి. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్, పాలక మండలి సభ్యులు ఆచార్య టి.శోభశ్రీ, వైద్యాధికారి డాక్టర్ కె.ఎస్.ఎన్ మూర్తి, డాక్టర్ నరేష్, డాక్టర్ బాలకృష్ణ, డీన్ ఆచార్య ఎన్.సత్యనారాయణ, సిఎస్ఓ మహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర విశ్వవిద్యాలయంలో రక్తదాన శిబిరం



**ఏయూ న్యూస్, మార్చి :** ఎ.యు. లో రక్తదాన శిబిరం నిర్వహణ ఆంధ్ర విశ్వవిద్యాలయం స్టాటిస్టిక్స్ మ్యాథమెటిక్స్, అప్లైడ్ మ్యాథమెటిక్స్ విభాగాలు మరియు పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్, విశాఖపట్నం వారి భాగస్వామ్యంతో స్టాటిక్ బిల్డింగ్ నందు రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ రక్తదాన శిబిరాన్ని ముఖ్యఅతిథిగా విచ్చేసిన యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వడ్డాది కృష్ణ మోహన్ గారు ప్రారంభించారు. వారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంలో రక్తం ముఖ్య భూమిక పోషిస్తుందని, గడిచిన రెండేళ్ల కరోనా కష్టకాలంలో రక్తం నిల్వలు బాగా తగ్గడమే కాకుండా చాలా కొరత ఏర్పడిందని ఆ లోటును భర్తీ చేయడానికి విద్యార్థులు, యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రజలు ప్రాణాలను కాపాడాలని కోరుతూ, ఈ సందర్భంగా రక్తదానం చేసిన విద్యార్థులను వారు ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన యూనివర్సిటీ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల మరిన్సిపాల్ ఆచార్య కె. శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ చదువు పరిశోధన తో పాటుగా విద్యేతర కార్యక్రమాలలో ఒక భాగమే ఈ రక్తదాన శిబిరం అని, తాను విద్యార్థి దశలో అనేక మార్లు రక్తదానం చేశానని, మన విభాగాలలో ప్రతి సంవత్సరం ఈ రక్తదాన శిబిరం నిర్వహించడం చాలా ఆనందదాయకమని అన్నారు. ఈ రక్తదాన శిబిరం నిర్వాహకులు స్టాటస్టిక్స్ విభాగాధిపతి మరియు పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ హానరరీ డైరెక్టర్ ఆచార్య బి. మునిస్వామి, మ్యాథమెటిక్స్ విభాగాధిపతి ఆచార్య జి. నానాజీ రావు, అప్లైడ్ మ్యాథమెటిక్స్ విభాగాధిపతి ఆచార్య పి. విజయలక్ష్మి మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం చాలా హర్షించదగినది. ఈ విద్యార్థులు విశ్వవిద్యాలయంలో మరింత మంది విద్యార్థులను, సమాజంలో యువతను ప్రోత్సహించి, స్వచ్ఛంద రక్తదానానికి ముందుకు వచ్చే విధంగా ప్రేరేపించాలనీ కోరారు. ఈ రక్తదాన శిబిరంలో స్టేటస్టిక్స్ మ్యాథమెటిక్స్, అప్లైడ్ మ్యాథమెటిక్స్ విభాగాలు మరియు పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ కు చెందిన సుమారు 200 మంది విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు పాల్గొనగా, స్వచ్ఛంద రక్తదానానికి ముందుకు వచ్చిన వారిలో అర్హత కలిగిన విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు, అధ్యాపకులు మరియు బోధనేతర సిబ్బంది రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పైన పేర్కొన్న విభాగాల ఆచార్యులు, రీసెర్చ్ సెంటర్ స్టోఫ్, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థులు మరియు లయన్స్ క్లబ్, విశాఖపట్నం మేనేజింగ్ ట్రస్టీ ప్రొఫెసర్. ఎన్. వి. ఎన్. దుర్గా ప్రసాద్ రావు గారు, వారి సిబ్బంది అధిక మొత్తంలో పాల్గొని ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# అధ్యాపక వృత్తిలో అడుగు... నైపుణ్యాలకు మెరుగు..!



ఏయూ న్యూస్, మార్చి : ధ్యాపక వృత్తిలో అడుగిడిన వారిలో నైపుణ్యాలను పెంపొందించాలి. నేటి తరానికి అవసరమైన మెరుగైన బోధన చేసే మెరికల్లాంటి అధ్యాపకులకు తీర్చిదిద్దాలి. బోధన ఆసక్తిదాయకంగా జరిపే సామర్ధ్యాలను, ఆత్మస్థైర్యాన్ని వారిలో పెంపొందించాలి. దీనిని అందించే కేంద్రంమే ఆంధ్రవిశ్వవిద్యాలయంలోని యూజీసీ మానవ వనరుల అభివృద్ధి కేంద్రం. ఇటీవల 28 రోజుల పాటు రాష్ట్రంలోని విభిన్న ప్రాంతాలలో పనిచేస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపకులకు శిక్షణ తరగతులను ఏయూ హెచ్ఆర్‌డిసి కేంద్రం సమర్దవంతంగా నిర్వహించింది.

## రాష్ట్రం నలుమూలల నుంచి....

28 రోజుల ఫ్యాకల్టీ ఇండక్షన్ ప్రోగ్రాంకు రాష్ట్రంలోని 10 జిల్లాల నుంచి 42 మంది అధ్యాపకులు హాజరయ్యారు. వీరిలో శ్రీకాకుళం నుంచి 5, విశాఖపట్నం 6, తూర్పు గోదావరి 07, పశ్చిమగోదావరి 03, క్రిష్ణా జిల్లా 04, గుంటూరు 4, చిత్తూరు 3, కర్నూలు 2, కడప 7, అనంతపురం నుంచి ఒక్కరు చొప్పున అధ్యాపకులు హాజరయ్యారు. వీరికి ఏయూలో వసతి కల్పించి, ప్రతీ రోజు ఉదయం 10 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు కఠోర శిక్షణ అందించారు.

### మెరుగైన నైపుణ్యాలను అందించాము....



ఆంధ్రవిశ్వవిద్యాలయానికి పెద్ద సంపదగా ఆచార్యులు, విశ్రాంత ఆచార్యులు, పూర్వ విద్యార్థులు నిలుస్తారు. వివిధ పరిశ్రమలతో ఉన్న అనుబంధం కారణంగా అక్కడ అపార అనుభవం కలిగిన వారు సైతం ఏయూలో అతిథి ఉపన్యాసాలు అవ్వడానికి రావడం జరుగుతుంది. విభిన్న రంగాలలో నిష్ణాతులను తీసుకుని వారితో నూతనంగా అధ్యాపక వృత్తిలో అడుగిగడిన వీరికి తర్ఫీదును ఇవ్వడం జరిగింది. ప్రస్తుత తరాన్ని భవిష్యత్ సవాళ్లకు అనుగుణంగా మలచే బాధ్యతను వీరు సక్రమంగా నిర్వహించే సామర్ధ్యాలను వారిలో పెంపొందించడం జరిగింది.

–ఆచార్య ఎన్.ఏ.డి పాల్,
సంచాలకులు, హెచ్ఆర్‌డిసి కేంద్రం

## ఆచార్యులకు అత్యుత్తమ శిక్షణ కేంద్రం ఆధ్రా యూనివర్సిటీ హెచ్ఆర్‌డీసీ



### విభిన్న శాస్త్ర అంశాలపై తర్ఫీదు...

ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్స్‌లో సైన్స్, ఆర్ట్స్, మెథడాలజీ, రీసేర్చ్, మైక్రో టీచింగ్,భాషా శాస్త్రాలు, గణితం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, అర్థశాస్త్రం, జీవ శాస్త్రం, వృక్షశాస్త్రంతో పాటు మేధో హక్కులు, ఇంక్యుబేషన్, స్టార్టప్ కల్చర్ వరకు విభిన్న వైవిధ్యత కలిగిన అంశాలపై దశాబ్ధాల అనుభవం కలిగిన సుశిక్షితులైన ఆచార్యులతో తర్ఫీదును అందించారు. శిక్షణ అనంతరం వీరికి పరీక్ష నిర్వహించి, వారి సామర్ధ్యాలను గణించారు. దీనితో పాటు ప్రతీ రోజు సాయంత్రం శిక్షణకు వచ్చిన అధ్యాపకులచే సెమినార్ నిర్వహణ, అసైన్‌మెంట్‌లతో శిక్షణ తరగతులు మిగిసాయి.




### మాకు లభించిన అవకాశం...



నాలుగు వారాల శిక్షణ మాకు లభించిన అవకాశంగా భావిస్తున్నాము. విభిన్న శాస్త్ర అంశాలపై అవగాహన కల్పిస్తూ, మెరుగైన బోధన జరిపే దిశగా మమ్మల్ని తీర్చిదిద్దారు. విద్యార్థి కేంద్రంగా బోధన జరపే విధానాలు, పద్ధతులను నిపుణులు తెలియజేశారు.

–డాక్టర్ ఎస్.మల్లిబాబు,
ఆంగ్ల అధ్యాపకులు,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చోడవరం

### ప్రజ్ఞా వికాసం....



విద్యార్థుల్లో జ్ఞానాన్ని పెంపొందించడంతో పాటు వారిలో ప్రజ్ఞా వికాసానికి మా బోధన ఉపయుక్తంగా నిలవాల్సిన అవసరం ఉంది. సమాజం పట్ల, విద్యార్థుల పట్ల అవగాహన కల్పిస్తూ,ఉపాధ్యాయుల అంతర్గత నైపుణ్యాలను గుర్తించి, వాటికి మరింత మెరుగులు దిద్దే విధంగా ఆసక్తిదాయకంగా శిక్షణ తరగతులను నిర్వహించారు.

–మరడాన శ్రీనివసరావు,,
ఆంధ్రోపన్యాసకులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, శ్రీకాకుళం

### స్ఫూర్తిని నింపారు....



దశాబ్ధాల బోధన, పరిశోధన అనుభవం కలిగిన ఆచార్యులు మాలో నూతన స్ఫూర్తిని నింపారు. విభిన్న శాస్త్ర అంశాలపై ప్రాధమిక అవగాహన కల్పిస్తూ పరిపూర్ణ జ్ఞానన్ని విద్యార్థులకు చేరువ చేసే విధంగా తీర్చిదిద్దిన విధానం అభినందనీయం.

–జి.వెంకటేష్,
రసాయన శాస్త్ర అధ్యాపకులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల,
చోడవరం

### భవిష్యత్ జీవితానికి ఉపయుక్తం....



ఉపాధ్యాయులుగా వృత్తిలో అడుగిడుతున్న మాకు ఈ శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయుక్తంగా నిలచాయి. మా భవిష్యత్ జీవితాన్ని మలచుకునే విధానం ఇక్కడ వివరించారు. శిక్షణ అనంతరం పూర్తి ఆత్మవిశ్వాసం, అవగాహనతో బోధన చేయడం జరుగుతుంది.

–డాక్టర్ ఎస్.కిరణ్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అనంతపురం

# అమరజీవి పొట్టి శ్రీరాములకు ఘన నివాళి




అమరజీవి పొట్టి శ్రీరాములుకు నివాళులర్పిస్తున్న రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ తదితరులు

## ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు 121వ జయంతి ఉత్సవాలు కార్యక్రమంలో పాల్గొన్న రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్

ఏయూ న్యూస్, మార్చి : అమరజీవి పొట్టిశ్రీరాములు 121 వ జయంతి ఉత్స వాలు ఆంధ్ర విశ్వవిద్యాయం తెలుగు విభా గం, సమైఖ్యభారతి సంయుక్తంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి ఉత్సవాలు టిఎల్ఎన్ సభా ప్రాంగణంలో ఘనంగా నిర్వహిం చారు. బుధవారం జరిగిన ఈకార్య క్రమానికి ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ పాల్గొని అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూల దండ వేసి జ్యోతి వెలిగించి నివాళ్లు అర్పించారు. అనం తరం మాట్లాడుతూ తెలుగు జాతిపిత పొట్టి శ్రీరాము లు ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆత్మగౌరవంతో నిరా హారదీక్ష చేసి తన ప్రాణాలు సైతం లెక్క చేయక ఆంధ్ర రాష్ట్రం సాధించాం న్నారు.అహింస, శాంతి, హరిజనో ద్ధరణ ధ్యేయంగా నిస్వార్థంగా సేవచేసిన మహానీయుడని కొనియాడారు. నేటి విద్యార్థులు అటువంటి త్యాగధనుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని భవిష్యతకు బాటలు వేసుకోవాలన్నారు. మానసిక వైద్య నిపుణులు డాక్టర్ యం. విజయగోపాలన్ మాట్లాడు తూ శ్రీరాములు మహాత్మాగాంధీ అడుగుజాడల్లో నడిచిన మహానీయుడుగా నిల్చారన్నారు. జువాలజీ ఆచార్యులు సి. మంజుల మాట్లాడుతూ నేడు మనిషి స్వార్థానికి ప్రాధాన్యత ఇస్తున్నాడని ఇది విడనాడవలసిన అవసరం ఉందని పూర్వం పొట్టి శ్రీరాములు వంటి వ్యక్తులు వ్యక్తి కంటే వ్యవస్థ ముఖ్యమని అనుకున్నార న్నారు.

దానిని గుర్తిరిగి నేటి యువత వ్యవహారించాలన్నారు. తెలుగు విశ్రాంత ఆచార్యులు గజ్జా యోహన్ బాబు మాట్లాడుతూ ఒకే సారి దేశంలో స్వతంత్ర్యం కొరకు హరిజనోద్ధరణ కొరకు ఆంధ్ర రాష్ట్రం కొరకు మూడు ఉద్యమాలు జరుగుతుంటే మూడు ఉద్యమాలలో పాల్గొంటూనే ఆంధ్రరాష్ట్ర ఉద్యమానికి తన పూర్తి సమయాన్ని కేటాయించి తుదకు శ్వాస విడిచి విజయం సాదించిన మహానీయుడుగా నిల్చారన్నారు. తెలుగు విభాగం హెడ్ ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షత వహించగా ఏ వెంక టేశ్వర్లు యోగి, కంట్రోల్ రూం ఎస్సై డి. బంగారుపాప, సమైఖ్యభారతి జాతీయ సమన్వయకర్త పి. కన్నయ్య, తెలుగు ఆచార్యులు ఆచార్య ఏ సీతారత్నం, డాక్టర్ ఏ ఈశ్వరమ్మ, డాక్టర్ బూసి వెంకట స్వామి, డాక్టర్ కె. రత్నశేఖర్, డాక్టర్ పి. లావణ్య, సమైక్యభారతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. వేణఉగోపాలరావు, జిల్లా అధ్యక్షులు కన్యాకుమారి తదితరులు పాల్గొన్నారు. దేశ భక్తి గేయాలు, కూచిపూడి నాట్యం కుమారి కృష్ణవేణి ప్రదర్శించా రు. అలాగే పలు సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులు నిర్వహించారు.

# అక్షరాల అమ్మకు సత్కారాల వెల్లువ

## రఘులో ఆచార్య ప్రసన్నశ్రీ కి ఘన సన్మానం



ఏయూ న్యూస్, మార్చి : ఆంద్ర యూనివర్సిటీ ఇంగ్లిష్ డిపార్టుమెంటులో పనిచేస్తున్న ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీని మార్చి 16న రఘు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఘనం గా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో కళాశాల చైర్మన్, కలిదిండి రఘు మాట్లాడుతూ, దేశ, విదేశ భాషా కోవిదుల సహాయంతో, కనుమరుగవుతున్న 19 ఆది వాసి తెగల భాషలకు లిపి కనుగొని వాటికి జీవం పోసిన వ్యక్తి, ఆచార్య ప్రసన్న శ్రీని కొనియాడారు. ఈ సందర్భంగా ఆచార్య ప్రశన్నశ్రీ మాట్లాడుతూ ఇంతటి గౌరవం దక్కేందుకు సహకరించిన వారందరికీ కీతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ పీఎస్ఆర్ చౌదరి, ప్రొఫెసర్ సి. విశ్వేశ్వర రావు, ప్రొఫెసర్ ఎస్ శ్రీనివాసరావు, బోధన, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు ఆచార్య ప్రసన్నశ్రీ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసారు.

# ఇంట్రామ్యూరల్ క్రికెట్ విజేతగా ఎం.పీ.ఇడీ జట్టు

## ట్రోఫీ అందజేసిన ఏయూ ఈసీ మెంబర్ ఆచార్య జేమ్స్ స్టిఫెన్




ఎం.పి.ఇడి విద్యార్థులకు ట్రోఫీని అందజేస్తున్న ఏయూ ఈసీ మెంబర్ ఆచార్య జేమ్స్ స్టిఫెన్, ఆచార్య ఎన్ విజయమోహన్

**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్ర విశ్వవిద్యాలయం, విభాగాల క్రికెట్ టోర్నమెంట్ మార్చి 19న ముగిసాయి. ఈ సందర్భంగా ఫైనల్స్‌కు ఏయూ ఎం.పి.ఇడి పీజీ విద్యార్థులకు, ఏయూ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అండ్ పొలిటికల్ సైన్సెస్ మధ్య తుదిపోరు జరిగింది. ఈ పోటీల్లో విజేతగా ఏయూ ఎంపీఈడీ విద్యార్థులు నిలిచారు. ఈ సందర్భంగా ఏయూ ఈసీ మెంబర్ ఆచార్య జెమ్స్ స్టిఫెన్ ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు ట్రోఫీలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వలన ఉత్సాహం నింపుతాయన్నారు. ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడలో పాల్గొని వ్యాయామం వృద్ధి చేసుకోవాలన్నారు. ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఏయూ స్టూడెంట్ అఫైర్ డీన్ ఆచార్య ఎన్. విజయమోహన్ మాట్లాడుతూ మార్చి 8 నుండి 19 వరకూ క్రికెట్ పోటీలు నిర్వహించామని, కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్ క్రీడా మైదానంలో, వ్యాయామ విద్యా విభాగం క్రీడా మైదానంలోను ఈ పోటీలు నిర్వహించామన్నారు. ఏయూలోని 40 విభాగాలకు చెందిన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ పోటీలు నిర్వహించడానికి కారణం క్రికెట్ ఆటలో ప్రతిభా వంతులను గుర్తించేందుకు ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఏయూ వ్యాయామ విద్యా విభాగం సిబ్బంది పాల్గొన్నారు.




ద్వితీయ స్థానంలో నిలిచిన పాలిటిక్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం జట్టుకు ట్రోఫీని అందజేస్తున్న దృశ్యం

# మహిళల సీనియర్ హాకీ ఛాంపియన్‌గా విశాఖ మహిళల జట్టు



మహిళల సీనియర్ హాకీ పోటీలో ఛాంపియన్‌షిప్ సాధించిన జట్టుకు ట్రోఫీ ఆందజేస్తున్న వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి

**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్రప్రదేశ్ జిల్లాల మహిళల సీనియర్ హాకీ పోటీలు సోమవారం ఏయూ గోల్డెన్ జూబ్లీ క్రీడా మైదానంలో ముగిసాయి . విశాఖ జిల్లా మహిళా హాకీ జట్టు అనంతపూర్ పై ఒక గ్గోల్ తేడాతో విజేతగా నిల్చింది. మొదటి హాఫ్లో అనంతపురం జట్టు ఒక గోల్ లీడ్ తో ఉండగా మూడు, నాలు క్వాటర్లో విశాఖ జిల్లా జట్టు రెండుగోల్స్ అనంతపురం పై వేసి విజేతగా నిల్చింది. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ముఖ్యఅతి థిగా పాల్గొని విజేతలకు ట్రోఫీని అందించారు. బెస్ట్ గోల్ కీపర్ అనంతపూర్ క్రీడాకారిణి సరిత, బెస్ట్ డిఫెండర్ విశాఖపట్నం క్రీడాకారిణి లక్ష్మీ , బెస్ట్ హాఫ్ బ్యాక్ గా హేమ విశాఖపట్నం నిల్చింది. విశాఖ పట్నం హాకీ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.కె. ఇ. అప్పారావు, ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయమోహన్, 45 వ వార్డు కార్పోరేటర్ హనూక్, సెక్యూరిటీ అదికారి ఖాన్, టోర్నమెంట్ డైరెక్టర్ కె. రవిరాజు, వై.ఆర్ రెడ్డి, విశాఖపట్నం హాకీ అసోసియేషన్ కార్యదర్శి కె. భవాణి శంకరరావు, కె . మురళి మోహన్పత్రో, రిఫరీలు రవి, సీనియర్ హాకీ ప్లేయర్ ప్రవీణ్ పాల్గొన్నారు

## కేరళలో సౌత్‌ఇండియా యూనివర్సిటీ

# పురుషుల హ్యాండ్‌బాల్ పోటీలు

**ఏయూ న్యూస్, మార్చి :** కేరళలో సౌత్ ఇండియా యూనివర్శిటీ హ్యాండ్బాల్ పురుషుల పోటీలు కేరళలో సౌత్ ఇండియా యూని వర్శిటీ హ్యాండ్బాల్ పురుషుల పోటీలు జరగనున్నట్లు ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయమోహన్ తెలిపారు. ఈ నెల 18 నుంచి 22 వరకు కాలికట్ యూనివర్శిటి కేరళలో జరుగుతాయ న్నారు. ఈ సందర్భంగా పురుషులు హ్యాండ్‌బాల్ యూనివర్శిటి జట్టు ఎంపిక జరిగిందన్నారు. ఈసంద ర్భంగా ఏయూ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ప్రిన్సిపాల్ ఆచార్య పి. రాజేంద్ర కర్మార్కర్, హ్యాండ్బాల్ యూనివర్శిటి జట్టు క్రీడాకారులను వ్యాయామ విద్యా విభాగంలో మార్చి 15 అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఆచార్య ఎన్. విజయమోహన్, హెడ్ డాక్టర్ ఎ.పల్లవి, కోచ్ ఎవిఎన్ కళాశాల పిడి గోపికృష్ణ, జట్టు మేనేజర్ కెపిసి సాయి, పాల్గొన్నారు.




ఏయూ పురుషుల హ్యాండ్‌బాల్ జట్టును అభినందించిన ప్రిన్సిపాల్ ఆచార్య పి.రాజేంద్ర కర్మార్కర్

# హిమాచల్ ప్రదేశ్‌లో ఆల్ ఇండియా యూనివర్సిటీ మహిళల నెట్‌బాల్ పోటీలు




క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ప్రిన్సిపాల్ ఆచార్య రాజేంద్ర కర్మార్కర్

**ఏయూ న్యూస్, మార్చి :** ఆల్అండియా యూనివర్శిటి నెట్బాల్ మహిళల పోటీలు హిమాచల్ ప్రదేశ్ సెంట్రల్ యూనివర్శిటిలో జరగనున్నాయని ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సై ఆచార్య ఎన్. విజయమోహన్ తెలిపారు. ఈ నెల 20 నుచి 24 తేదీ వరకూ నెట్బాల్ ఆల్ ఇండియా యూనివర్శిటి మహిళా పోటీలు జరగనున్నాయన్నారు. ఈసందర్భంగా ఏయూ నెట్‌బాల్ మహిళా జట్టును ఏయూ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ప్రిన్సిపాల్ ఆచార్య పి. రాజేంద్రకర్మార్కర్ అభినందించారు. మహిళలు నెటాబాల్ పోటీల్లో ప్రతిభ పాదించి వర్సిటి పేరు తేవాలన్నారు. ప్రభుత్వం క్రీడలకు ప్రత్యేక క్రీడా కోటా ఏర్పాటు చేసి ఉద్యోగాలు ఇస్తుందని, క్రీడల్లో ప్రతిభ పాదించి ఉన్నత స్థానాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఆచార్య ఎన్. విజయమోహన్, హెడ్ డాక్టర్ ఎ.పల్లవి, క్రీడాకారులు పాల్గొన్నారు.



ఏయూ నెట్‌బాల్ మహిళా జట్టును అభినందించిన ప్రిన్సిపాల్ రాజేంద్ర కర్మార్కర్

Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422